www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 249 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 శుక్రవారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 249 | Rangareddy | Editor : Yela.Purushotham | 28 Friday,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# జనరల్ స్థానాలు బీసీల కైవసం చేసుకోవాలి





- బీసీ పొలిటికల్ ఫ్రంట్ పిలుపు
- బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం

హైదరాబాద్, నవంబర్ 27, (నగర నిజం): బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో "ఓ బీసీ మేలుకో నీ గ్రామాన్ని ఏలుకో " పేరుతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీల రాజకీయ హక్కులపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, ఎస్. దుర్గయ్య గౌడ్, బోయ గోపీ, మెట్టు ధన్‌రాజ్, అంబాల నారాయణ గౌడ్, యెలికట్టే విజయ్‌కుమార్ గౌడ్, బైర శేఖర్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "జనరల్ స్థానాలను బీసీలు కైవసం చేసుకుని అగ్రకులాలను ఓడించాలి" అని బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్పష్టమైన పిలుపునిచ్చింది. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు 46వ జీవో ద్వారా బీసీలపై "తేనె పూసిన కత్తి దెబ్బ" కొట్టినట్లు వ్యాఖ్యానించిన నాయకులు, గత రెండు సంవత్సరాలుగా జీవోలు, ఆర్డినెన్స్‌ల పేరుతో కాలయాపన చేసి, చివరకు 46వ జీవో ద్వారా బీసీలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు. 17% రిజర్వేషన్‌తో బీసీలను పక్కన పెట్టారన్నారు రాష్ట్రంలోని మొత్తం 12,735 గ్రామపంచాయతీల్లో కేవలం 2,176 పంచాయ తీలను మాత్రమే బీసీలకు ఇచ్చి, 17 శాతానికి పరిమితం చేయడం బీసీల రాజకీయ సమాధికి దారితీసే కుట్ర అని విమర్శించారు. "బీసీలను బొంద పెట్టే కాంగ్రెస్‌కి గ్రామాల్లో గట్టి బుద్ధి చెప్దాం" అని పిలుపునిచ్చారు. అగ్రకులాలను ఓడించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులను గెలిపించండి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు జనరల్ స్థానాల్లోనే పోటీ చేసి, ఆ స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రజలను కోరారు. రేవంత్ రెడ్డిపై ఆరోపణలు 42% పేరుతో ఉన్న 23% రిజర్వేషన్ రద్దు చేసి 17%కు కుదించి "రెడ్డి రాజ్య స్థాపనకు పూనుకున్నాడు" అంటూ రేవంత్ రెడ్డిని తీవ్రంగా విమర్శించారు. బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలి కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు వెంటనే రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని ఫ్రంట్ డిమాండ్ చేసింది. 80 ఎంబీసీ కులాలను వార్డ్ మెంబర్ కూడా కాకుండా చేసిన కాంగ్రెస్‌ను శిక్షించాలి అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగభూషణం, గోలి యాదగిరి రజక, కోయడ హర్షవర్ధన్ గౌడ్, కొంకిస సచిన్, సింగం నాగేశ్వర్ గౌడ్, చింతలబస్తీ అనిల్, బంటారం యాదగిరి, గోల్నాక సత్తయ్య గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## 2019లో చేపట్టిన గ్రూప్-2 నియామకాలను సింగిల్ బెంచ్ తీర్పును రద్దు

- గ్రూప్-2పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



**హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ ):** 2015 గ్రూప్ -2 ర్యాంకర్లకు ఊరట లభించింది. గ్రూప్-2పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. 2019లో చేపట్టిన గ్రూప్-2 నియామకాలను సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది. 2019 గ్రూప్-2 ఫలితాలపై సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌ను టిజిపిఎస్‌సి ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేయడంతో పాటు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. వైటనర్ వినియోగం, దిద్దుబాట్లు ఉన్న పార్ట్ బి జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనంపై అసహనం వ్యక్తం చేసింది. ఆన్సర్ సీట్లలో ట్యాంపరింగ్ జరిగినా కూడా వాటిని కరెక్షన చేయడం మంచి పద్ధతి కాదని తెలిపింది. సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం రీ కరెక్షన్ చేసి అభ్యర్థుల అర్హుల జాబితాను విడుదల చేయాలని సూచించింది. ఎనిమిది వారాల్లోనే ఈ ప్రక్రియను ముగించాలని ఆదేశించింది. 2019 అక్టోబర్ 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిన రద్దు చేస్తామని హైకోర్టు తెలిపిన విషయం విధితమే. సాంకేతిక కమిటీ సిఫారసుల మేరకు హైకోర్టు గత తీర్పుకు తగ్గట్టుగా తిరిగి మూల్యాంకనం నిర్వహించడంతో పాటు అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని సూచనలు చేసింది. ఈ తీర్పుపై టిజిపిఎస్‌సి డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా కోర్టు సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ ఇప్పుడు తీర్పునిచ్చింది.

## నాట్యాచార్యులు భారతి మరియు సరిత లకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవ పురస్కారము



**బాసర నవంబర్ 27 (నగరనిజం న్యూస్** బీశ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన జగ్గయ్య పేట వాస్తవ్యులుశ్రీ త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు భారతి కి మరియు హైదరాబాద్ వాస్తవ్యులు అపరాజిత నాట్య గురుకుల వ్యవస్థాపక అధ్యక్షులు సరితశ్రీ లకు ఉత్తమ ఆధ్యాత్మిక సాంస్కృతిక నాట్య సేవ పురస్కార ప్రదానోత్సవం ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికా నాథ శర్మ సంధ్య దంపతులు .అందజేశారు. .ప్రతి నెల మూడవ ఆదివారము మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఉచితముగా ఎలాటి ఎంట్రీ ఫీ తీసుకోకుండా నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించదలచిన వారు 9948332032 సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవలసినది గా శర్మ కోరారు

## ఇబ్బందులకు గురవుతున్న నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు

- ఎన్నికల నిబంధనల్లో మార్పులు చేయాలంటున్న అభ్యర్థులు



**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27:::** తాండూర్: సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. తాండూర్ నియోజకవర్గంలో మండలాల పరిధిలోని ఏర్పాటు చేసిన క్లస్టర్ లో నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు చెప్పిన నిబంధనలతో ఇబ్బందుల పాలవుతున్నారు. నూతన బ్యాంకు అకౌంట్, ఎలాంటి కేసులు లేకుండా ఆఫిడవిట్ తీసుకురమ్మని, తదితర నియమాలను చెప్పడంతో నామినేషన్ వేసే అభ్యర్థులు అయోమయానికి గురవుతూ వెనుదిరిగారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు నియమాలను సడలిస్తే బాగుంటుందని పలువురు తమ తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాస్నం ప్రశాంత్ కుమార్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కుమారుడు శివకుమార్ రెడ్డి



**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27:::** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాస్నం ప్రశాంత్ కు మార్ ను ఎన్టీఆర్ కాలనీలోని అయన నివాసంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుమారుడు శివ కుమార్ రెడ్డి పరామర్శించారు. ప్రశాంత్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి.. అదుకుంటామని భరోసా కల్పించారు. ప్రశాంత్ కుమార్ ని పరామర్శించిన వారిలోశివకుమార్ రెడ్డితో పాటు యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యాగాళ్ల భీమయ్య,శ్రీశ్రీ సద్గురుపొట్లీ మహారాజ్ దేవాలయ డైరెక్టర్, తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రామలింగం ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 27 ( నగరనిజం ) :** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతం గా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై గురువారం నాడు డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డీజీపీ డీఎస్ చౌహాన్, మల్టి జోన్ 1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణకుమార్, లీగల్ అడ్వైజర్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# నర్కూడ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన నానావల్ కుమార్ యాదవ్





- బీజేపీ నేతలతో కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన కుమార్ యాదవ్

**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి నానావల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు కేంద్రానికి వెళ్లిన కుమార్ యాదవ్... తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎల్లుండి మంచి ముహూర్తం కావడంతో ఆరోజు పార్టీ రాష్ట్ర నేతలు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్లి చివరి రోజుల నామినేషన్ దాఖలు చేసేందుకు కుమార్ యాదవ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. శంషాబాద్ మండలంలోని 21 గ్రామపంచాయతీలకు తొలి విడతగా డిసెంబర్ 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలం లోని నర్కూడ సర్పంచ్ స్థానం బీసీ జనరల్ గా అధికారులు ఖరారు చేశారు. దీంతో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి అధికార పక్షం సహా ప్రధాన పార్టీలన్నీ వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నర్కూడ సర్పంచ్ స్థానం కోసం భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి నానావల్ కుమార్ యాదవ్ గురువారంనాడు తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తొలి రోజు కావడంతో తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని నవంబర్ 29వ తేదీన పార్టీ రాష్ట్ర నేతల సమక్షంలో మరో సెట్ నామినేషన్ దాఖలు చేనున్నట్లు కుమార్ యాదవ్ ప్రకటించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలోకుమార్ యాదవ్ వెంట ఆ పార్టీ సీనియర్ నేత నర్కూడ మాజీ సర్పంచ్ సున్ని గంటి సిద్దులు, బీజేవైఎం శంషాబాద్ మండల ఉపాధ్యక్షుడు కనకమామిడి కిట్టు, మండే కుమార్ యాదవ్ తదితర నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## సుల్తాన్ పల్లి సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన కాసుల బాలరాజు గౌడ్

- తొలి రోజున తొలి సెట్ నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ నేత





**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి సర్పంచ్ పదవి కోసం గులాబీ పార్టీ సీనియర్ నేత కాసుల బాలరాజు గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు తొలి రోజున ఆయన తన అనుచరులతో కలిసి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. శంషాబాద్ మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ (జనరల్) లకు రిజర్వ్ అయింది. గతంలో సుల్తాన్ పల్లి సర్పంచ్ పదవి ఎస్సీలకు కేటాయించగా ప్రస్తుతం ఈ స్థానం బీసీలకు రిజర్వ్ చేశారు. ఈ నేపథ్యంలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కాసుల బాలరాజు గౌడ్ సర్పంచ్ స్థానానికి గురువారం నాడు తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు చివరి రోజున పార్టీ నేతలు కార్యకర్తలతో భారీ ఊరేగింపుగా వచ్చి మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కాసుల బాలరాజ్ గౌడ్ ప్రకటించారు. కాసుల బాలరాజు గౌడ్ వెంట నామినేషన్ దాఖలు కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కాసుల కుమార్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, కిట్టు, దర్శన్ తదితర నేతలు ఉన్నారు

## నానాజీపూర్ సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేసిన మైలారం వనమాల కృష్ణ

- వనమాల కృష్ణ నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన నేతలు
- తొలి రోజున తొలి సెట్ నామినేషన్ వేసిన మైలారం వనమాల కృష్ణ
- నానాజీపూర్ సర్పంచ్ పదవి ఎస్సీ మహిళ కేటాయింపు



**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ ఎస్సీ సర్పంచ్ పదవి కోసం దళిత వర్గానికి చెందిన మైలారం వనమాల కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు దక్కడంతో వనమాల కృష్ణ గురువారంనాడు తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మైలారం వనమాల ప్రస్తుత సిట్టింగ్ మాజీ ఉపసర్పంచ్ మైలారం కృష్ణ సతీమణి. మైలారం కృష్ణ ప్రస్తుతం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు స్థానిక మాజీ సర్పంచ్ కల్పన సింహ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మైలారం కృష్ణ, స్థానిక నేతలు కర్ణకోటి ఈశ్వర్ జీ, రామ్ రెడ్డి, మైలారం సుధాకర్, యాకోబ్, పి కృష్ణ, ఎం జంగయ్య, ఎడ్ల కృష్ణ, ఖలీల్ పాషా, ప్రభాకర్, మహేందర్, దయాకర్ తదితర నేతలు కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి సుల్తాన్ పల్లి నామినేషన్ కేంద్రంలో తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు మైలారం వనమాల కృష్ణ. వనమాల కృష్ణ తో పాటు ఇతర వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను దాఖలు చేశారు.గురువారం తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, శనివారం నాడు మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తామని మైలారం వనమాల కృష్ణ ప్రకటించారు.

## మల్కారం సర్పంచ్ పదవికి సాదాసీదాగా నామినేషన్ వేసిన కొత్త యాదగిరి రెడ్డి

- స్థానిక నేతలు కుటుంబ సభ్యులతో కలిసి రామానుజాపూర్ సెంటర్ లో నామినేషన్ వేసిన కొత్త యాదగిరిరెడ్డి




**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త యాదగిరి రెడ్డి సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు తొలి రోజు కావడంతో కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నేతలతో కలిసి ఆయన తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన కొత్త యాదగిరిరెడ్డి ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి భర్త. శంషాబాద్ మండలం లోని మల్కారం సర్పంచ్ పదవి ఇంతకు ముందు జనరల్ మహిళలకు కేటాయించారు. కాగా రొటేషన్ పద్ధతిలో ఈసారి మల్కారం సర్పంచ్ పదవి జనరల్ స్థానంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి భర్త అయిన కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త యాదగిరిరెడ్డి తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ మేరకు గురువారంనాడు మాజీ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లలిత జంగయ్య యాదవ్, స్థానిక నేతలు కొత్త సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జీవై ప్రభాకర్ తదితర నేతలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి శంషాబాద్ మండలంలోని రామానుజాపూర్ నామినేషన్ సెంటర్ వద్ద యాదగిరి రెడ్డి తన తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. శనివారం రోజు భారీ ర్యాలీగా బయలుదేరి రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కొత్త యాదగిరి రెడ్డి ప్రకటించారు. శనివారం జరిగే నామినేషన్ ర్యాలీకి పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన సతీమణి కొత్త మాధవి రెడ్డి సిట్టింగ్ సర్పంచ్ గా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ నేపథ్యంలో మరోసారి మల్కారం ప్రజలు తనకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని కొత్త యాదగిరి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### టీఇ-పోల్ మొబైల్ యాప్ ద్వారా ఎన్నికల సమాచారాన్ని పొందొచ్చు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం :** వికారాబాద్ జిల్లాలో టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన సమాచారాన్ని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఓటర్ యొక్క ఓటర్ స్లిప్ ను పొందవచ్చునని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదును కూడా యాప్ ద్వారా తెలియచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

### నామినేషన్ల స్వీకరణకు పది క్లస్టర్లు ఏర్పాటు

### డిసెంబర్ 3 నుండి 5 వరకు నామినేషన్ల స్వీకరణ

- కందుకూరు ఎంపీడీవో బానోతు సరిత



**మహేశ్వరం,నవంబర్ 27, (నగర నిజం) :**సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి కందుకూరు మండలంలో 10 క్లస్టర్లను ఏర్పాటు చేశామని కందుకూరు ఎంపీడీవో బానోతు సరిత పేర్కొన్నారు. కందుకూరు మండలం మూడో విడత జాబితాలో ఉన్నందున ఆమె గురువారం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు.

1) నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3, తేదీ నుండి 5వ తేదీ వరకు ,

2) నామినేషన్ల పరిశీలన 6వ,తేదీన

3) చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ఆరవ తేదీన సాయంత్రం 5 గంటలకు,

4) నామినేషన్ ల ఉపసంహరణ,9వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల లోపు,

5) పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను 9వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ప్రచురిస్తారు.

నామినేషన్ వేసే క్లస్టర్ పరిధిలోని గ్రామాలు

1) కందుకూరు క్లస్టర్: కందుకూరు, కొత్తగూడ, దెబ్బడగూడ, 2) లేమూర్ క్లస్టర్: లేమూర్,అగర్మియగూడా, సరస్వతిగూడా, తిమ్మాపూర్, 3) గూడూరు క్లస్టర్: గూడూరు అన్నోజిగూడ కొత్తూరు ,4) ముచ్చర్ల క్లస్టర్: ముచ్చర్ల , సాయి రెడ్డి గూడా దాసర్లపల్లి దాసర్లపల్లి తండా, 5) నేదునూరు క్లస్టర్: నేదునూరు బాచుపల్లి జైత్వారం, 6) పులిమామిడి క్లస్టర్: పులిమామిడి, దావూద్ గూడా, తండా, పెద్దమ్మ తండా,7) చిప్పలపల్లి క్లస్టర్: చిప్పలపల్లి, మురళి నగర్, ధన్నారం, 8) రాచులూర్ క్లస్టర్: రాచులూర్ ,బేగంపేట్ ,బైరాగిగూడ, కటికపల్లి ,9) మాదాపూర్ క్లస్టర్: మాదాపూర్ కొలన్ గూడ జబ్బర్ గూడ, గుమ్మడవెల్లి, 10) మీర్ ఖాన్ పేట్ క్లస్టర్: మీర్ ఖాన్ పేట్, బేగర్ కంచె , సార్ల రావులపల్లి ,ఆకుల మైలారం గ్రామాల సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు నామినేషన్ లు వేయాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, లేదా నామినేషన్ పత్రాలలోని మూడవ పార్ట్ లో గెజిటెడ్ అధికారి సంతకం చేయిస్తే సరిపోతుందన్నారు. ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా పాసుబుక్ జిరాక్స్ అందజేయాలని ఆమె సూచించారు.

## జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం :**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషాతో కలసి ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు.జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండ రైతు వేదికలో 2వ సాధారణ ఎన్నికల రెండో దశ శిక్షణ విజయవంతం

**వలిగొండ నవంబర్27( నగర నిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రైతు వేదికలో ఈ రోజు 2వ సాధారణ ఎన్నికల రెండో దశ రిటర్నింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి గౌరవ శ్రీ జి. జలందర్ రెడ్డి, సయ్యద్ అర్జుమన్ బాను,తో పాటు సంబంధిత విభాగాల అధికారులు మరియు నియమిత శిక్షకులు హాజరయ్యారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణలో అనుసరించాల్సిన నిబంధనలు, అధికారుల బాధ్యతలు,





కీలక ఆదేశాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న అధికారులు చురుకుగా స్పందించి, రాబోయే ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన మార్గదర్శకాలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు.

ఈ శిక్షణ ఎన్నికల నిర్వహణ వ్యవస్థను మరింత బలపరచడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించనుంది.

నగరనిజం

28 శుక్రవారం, నవంబర్ 2025

# చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

- స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి
- విధుల్లో నిబద్ధతతో పని చేయాలి
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం నాడు వికారాబాద్ జిల్లా, చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా, ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో మరియు ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్న మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు మరియు బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఓ 46 భేషరతుగా ఉపసంహరించాలి

- బీసీ నేతల ఆగ్రహం.
- బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి: రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో బీసీ సంఘాల నేతల డిమాండ్.
- కోర్టు విచారణ ముందే జిఓ 46 జారీ అన్యాయం: జాతీయ బీసీ సంక్షేమసంఘం విమర్శ :
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్, జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర సెక్రటరీ వెంకటోళ్ళ శివకృష్ణ గౌడ్, మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ ఇమంపురం వెంకటేష్ గౌడ్, బీసీ మనోహరాబాద్ మండల ఉపాధ్యక్షులు లాలేష్ గౌడ్



**మెదక్ బ్యూరో,నగర నిజం: నవంబర్ 27:** ఓ నం.46ను వెంటనే రద్దు చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ నాయకులు తీవ్రంగా డిమాండ్ చేశారు. కోర్టు విచారణ పూర్తికాకముందే ప్రభుత్వం జిఓ 46ను జారీ చేయడం, వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం సహజ న్యాయానికి విరుద్ధమని జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర సెక్రటరీ విగ్రం రాజన్ గౌడ్ విమర్శించారు.సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని లెక్కలతో వివరించారు. రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, మౌన దీక్షలు, ఆందోళనలు చేపడతామని నేతలు హెచ్చరించారు.డిమాండ్లను జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్, జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర సెక్రటరీ వెంకటోళ్ళ శివకృష్ణ గౌడ్, మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ ఇమంపురం వెంకటేష్ గౌడ్, బీసీ మనోహరాబాద్ మండల ఉపాధ్యక్షులు లాలేష్ గౌడ్ ఉమ్మడిగా ప్రకటించారు.

# పట్నం బీఎస్పీ నూతన అధ్యక్షులుగా గుండె శ్రీనివాస్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండల బీఎస్పీ పార్టీ నూతన అధ్యక్షులుగా గుండె శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండల బీఎస్పీ నూతన అధ్యక్షులుగా గుండె శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఇంచార్జీలుగా వంగల కృష్ణప్రసాద్, బంగారుగల్ల మహేందర్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుండె శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ... బీఎస్పీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నియమ,నిబంధనలు కట్టుబడి ఉంటూ బహుజన సమాజాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు. కుమారి మాయావతి బాటలో నడుస్తానని తెలిపారు. బీఎస్పీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు పోతానని చెప్పారు. బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని చెప్పారు. నాపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పజెప్పిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాహీం శేఖర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మునగపాటి నవీన్ ఏకగ్రీవ ఎన్నిక






**మహేశ్వరం,నవంబర్ నవంబర్ 27, (నగరనిజం) :** మహేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున మునగపాటి నవీన్‌ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ప్రజల సమగ్ర అంగీకారంతో ఆయన ఎన్నిక లాంచనంగా నిలిచింది. ఈ సందర్భంగా మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె ప్రగతి, శుభ్రత, రహదారి అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తానని తెలియజేశారు.సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నిక కావడానికి సహకరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు పార్టీ సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్‌ను అభినందిస్తూ మహేశ్వరం పట్టణాన్ని మరింత అభివృద్ధిలో పయనించేల పనిచేస్తాడని ఆకాంక్షిస్తు మహేశ్వరం పట్టణ ప్రజలు మద్దతు తెలుపుతున్నారు.

# చౌదరి గూడ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన మల్చలం లక్ష్మీ లింగం




- మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి సాదాసీదాగా నామినేషన్ వేసిన కాంగ్రెస్ నేత మల్చలం లక్ష్మీ లింగం



**రాజేంద్రనగర్,నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ గ్రామ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్చలం లక్ష్మి లింగం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు చౌదరిగూడ గ్రామానికి చెందిన మహిళలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి నర్ఖూడ లోని నామినేషన్ సెంటర్ లో ఆమె తన తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. చౌదరి గూడ సర్పంచ్ పదవి ఇప్పటివరకు బీసీ జనరల్ గా ఉంది. అయితే ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ పదవిని బీసీ మహిళకు కేటాయించారు. ఈ నేపథ్యంలో చౌదరిగుడా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు మల్చలం లక్ష్మీ లింగం గురువారం నాడు గ్రామానికి చెందిన మహిళలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేశారు. తొలి రోజుల తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, శనివారం లాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో మరో నామినేషన్ దాఖలు చేస్తామని లక్ష్మీ లింగం ప్రకటించారు.

# పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన చెక్కల స్పందన

- మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సిట్టింగ్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ తో కలిసి నామినేషన్ వేసిన స్పందన
- శనివారం నాడు ర్యాలీగా వెళ్లి మరో నామినేషన్ వేస్తానని ప్రకటించిన చెక్కల స్పందన



**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానానికి తొలి రోజు సాదా సీదాగా పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ మేరకు సిట్టింగ్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సతీమణి చెక్కల స్పందన సర్పంచ్ పదవికి గురువారం నాడు తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి ఇప్పటి వరకు బీసీ జనరల్ స్థానంగా ఉంది. అయితే ఈసారి ఎన్నికల్లో రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ మారడంతో పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సెట్టింగ్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సతీమణి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కోడలు ఆయన చెక్కలు స్పందన ముదిరాజ్ పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి గురువారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులైన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తో పాటు ఈ మహేందర్ ముదిరాజ్ తో కలిసి ఆమె పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ కేంద్రంలో తన నామినేషన్ ను దాఖలు చేశారు. సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన స్పందనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం కావడంతో ఆమెకు రాజకీయాలు కొత్త కాదు. సిట్టింగ్ సర్పంచ్ గా తన భర్త చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తనను సర్పంచ్ గా గెలిపిస్తాయని స్పందన ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన చెక్కల స్పందనను ఆమె మామగారైన శంషాబాద్ మాజీ ఎంపీపీ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆశీర్వదించారు.

# చింతపల్లిగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమవుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీ 3వ వార్డు చింతపల్లిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్నం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముందుకు పోతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే సారథ్యంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని చెప్పారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, కొండ్రు రాములు, జోగు బాలయ్య, జోగు నర్సింహ, జోగు యాదయ్య, ఉడుతల రవి గౌడ్, జోగు జంగయ్య, జోగు మహేందర్, జోగు జంగయ్య, జోగు భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులు సాంకేతిక రంగాల్లో మరింత ప్రతిభను పెంపొందించేలా శిక్షణ తరగతులు నిర్వహించాలి

- కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి





**నాగర్ కర్నూల్ నవంబర్ 27 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** నేటి పోటీ ప్రపంచంలో మార్పులు సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత విద్యా సమాచారం తోపాటు సబ్జెక్టుల ప్రమాణాలను పెంచుకునేలా నాగర్ కర్నూల్ జిల్లాలోని కేజీబీవీల విద్యార్థులకు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ, టీ-స్టెమ్ (తెలంగాణ-సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఫెసిలిటీస్ మ్యాప్ ) కార్యక్రమంతో మరింత పరిజ్ఞానాన్ని అందించే విధంగా జిల్లాలో చర్యలు తీసుకుంటున్నట్లు కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఊర్కొండ కేజీబీవీ విద్యార్థులకు తెలంగాణ సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఫెసిలిటీస్ మ్యాప్ ( టీ –స్టెమ్) ద్వారా నాగర్ కర్నూల్ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగంలో శిక్షణా తరగతులను అందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....నాగర్ కర్నూల్ జిల్లాలో 20 కేజీబీవీల విద్యార్థులకు వివిధ డిగ్రీ, ఇంజనీరింగ్ ప్రభుత్వ కళాశాలల్లో ఇతర విద్యా సంస్థలలోని వృత్తి సంబంధిత ప్రయోగశాలల వసతులను మ్యాపింగ్ చేయడం, విద్యార్థులు వాటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రయోగాత్మక జ్ఞానం పొందేలా ఇలాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం తో పాటు ఉన్నత విద్య ధోరణులపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని , భవిష్యత్తులో సాంకేతికత, సృజనాత్మక ఆలోచనలతో పాటు సాంకేతిక వినియోగం ప్రతి విద్యార్థికి విజయ మార్గాన్ని చూపుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , బ్లాక్‌చెయిన్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు 5G వంటి సాంకేతిక అంశాలపై విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కళాశాల ల్యాబ్ ను కేటాయించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గీతాంజలి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గీతాంజలి మాట్లాడుతూ.. .విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచుకునేలా శిక్షణ తరగతుల్లో మెలకువలు పాటించాలని ఆమె సూచించారు.





## బిఎన్ రెడ్డి ఎక్స్ రోడ్‌లో 'ఏఎస్ న్యాచురల్ ఆక్వా టెక్' ఘన ప్రారంభం





**ఎల్ బి నగర్, నవంబర్ 27, (నగర నిజం):** బి.ఎన్. రెడ్డి డివిజన్ ఎక్స్ రోడ్ ప్రాంతంలో 'ఏఎస్ న్యాచురల్ ఆక్వా టెక్' కొత్తగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానికులు భారీగా పాల్గొన్నారు. నిర్వాహకులు "సుందర్ యాదవ్" మాట్లాడుతూ, "మన వద్ద అన్ని రకాల డొమెస్టిక్ & కమర్షియల్ వాటర్ ప్లాంట్స్ సేల్స్ అండ్ సర్వీస్ అందుబాటులో ఉంటాయి. అలాగే హెూల్ సేల్ మరియు రిటైల్ విధానంలో కూడా సేవలు అందిస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో తయారైన అన్ని రకాల వాటర్ ప్యూరిఫైడ్ ఫిల్టర్స్ అత్యంత సరసమైన ధరలకు లభ్యమవుతాయి" అని తెలిపారు.

## వధూవరులకు ఆశీర్వాదం చేసిన కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు తదితరులు..



**మొయినాబాద్, నవంబర్ 27(నగర నిజం):** పెండ్లి విందులో వధూవరులను కేంద్ర మాజీ మంత్రివర్యులు పల్లంరాజు తోపాటు ఆయాపార్టీలనాయకులుపలువురు ఆశీర్వదింప చేశారు తెలంగాణ రాష్ట్ర ఆప్ కాస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అధికారి శివరాజ్ మంజుల కుమారుడు రాజేష్ కుమార్ అనిత వెంకటేష్ ల కూతురు కావ్య పెండ్లి విందు హిమాయత్ నగర్ లోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పెళ్లి విందులో మాజీ కేంద్ర మంత్రివర్యులు పల్లంరాజు తోపాటు ఆయా పార్టీల నాయకులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ సినిమా డైరెక్టర్ బెల్లంకొండ సురేష్ తో పాటు చేవెళ్ల నియోజకవర్గం లోని నాయకులు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భరత్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంపల్లి అనంతరెడ్డి అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండరవి శ్రీ హరి యాదవ్ మంగళ్ పెంటయ్య కంజల్ రా భాస్కర్ ముదిగొండ రాజయ్య టిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సప్న సతీష్ కుమార్ షాబాద్ గిరి పెద్ద సంఖ్యల పాల్గొని ని వధూవరులను ఆశీర్వదింప చేశారు దీంతో పెళ్లి విందులో నాయకుల సందడి నెలకొన్నది.

## జీవో 46పై తెలంగాణ హైకోర్టులో విచారణ

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో 46ను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన కులసంఘాలు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషనర్ల తరఫున న్యాయవాది సుదర్శన్ వాదనలు వినిపించారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ జరపాలని కోరారు. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. వాదనలు విన్న సీజే ధర్మాసనం శుక్రవారం విచారణ జరుపుతామని పేర్కొంది.

# నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు





- **ఎన్నికల కమిషన్ నియమాలను తప్పకుండా పాటించాలి**
- **జనరల్ అబ్జర్వర్ పి.ప్రశాంత్ జీవన్**

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 27 ( నగరనిజం ) :** నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తవ్వివకుండా అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్ పి.ప్రశాంత్ జీవన్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. గురువారం మొదటి దశ పోలింగ్ కు సంబంధించి గురువారం నుండి (తేదీ: 27-11-2025 నుండి 29-11-2025 వరకు) ప్రారంభమైన ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలం పెద్దతుప్ర గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దతుప్ర, పెద్దతుప్ర తండా, ముచ్చింతల్, మదనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మదనపల్లి, మదనపల్లి కొత్త తాండ, మదనపల్లి పాత తాండ గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ పి.ప్రశాంత్ జీవన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. జనరల్ అబ్జర్వర్ వెంట శంషాబాద్ ఎంపిడిఓ మున్ని, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# పరిగి నియోజకవర్గంలో పండిత పరిషత్ మండల కార్యవర్గ ఎన్నిక





- **భాషా పండితులకు నోషనల్ బెనిఫిట్ ఇవ్వాలి**
- **ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలి**
- **1/2005 ఆక్ట్ రద్దు చేయాలి**
- **190 జీవో సవరించి భాషా ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ అవకాశం కల్పించాలి**
- **పరిగి, పూడూర్, దోమ, కుల్కచర్ల, చౌడపూర్ మండల కమిటీల ఎన్నిక**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం:** వికారాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ సమన్వయంతో గురువారం రోజు పరిగి లో ఏర్పాటు చేసి, వివిధ మండలాల రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ మండల కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు, ఎజాజ్ అహ్మద్ మరియు జిల్లా సహాధ్యక్షులు ఎర్రవల్లి రవి మాట్లాడుతూ టెట్ పరీక్ష నుండి భాషా పండితులకు మినహాయింపు కోసం రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని మనందరం అందుకోసం ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది అని పిలుపునిచ్చారు. 1/2005 ఆక్ట్ రద్దు కోసం న్యాయ పోరాటం చేయవలసి ఉన్నదని తెలియజేశారు. ఇతర సబ్జెక్టులతో సమానంగా ఉన్నత పాఠశాలలో భాషా ఉపాధ్యాయులను నియమించడం మరియు ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియమించడం లాంటి పనులు చేయవలసి ఉన్నదని దానికి పండిత పరిషత్తు మాత్రమే పోరాటం చేస్తున్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా పరిగి మండల అధ్యక్షులుగా ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శిగా వీరానందం చారి, కోశాధికారిగా అనిత, మహిళా ప్రతినిధులుగా అనంతలక్ష్మి మరియు బీబీ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పూడూరు మండల అధ్యక్షులుగా ఉమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా టీ మౌనిక, కోశాధికారిగా షఫీ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కుల్కచర్ల మండల అధ్యక్షులుగా పల్లె సీనయ్య, ప్రధాన కార్యదర్శిగా చిగుర్లపల్లి ప్రసాద్, కోశాధికారిగా జి.యాదగిరి, మహిళా ప్రతి నిధిగా గంగా గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దోమ మండల అధ్యక్షులుగా ఆర్. బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం.నరసింహ, మహిళా ప్రతినిధిగా శాంతి, కోశాధికారిగా వెంకట చారి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చౌడాపూర్ మండల అధ్యక్షులుగా నగేషన్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, మహిళా ప్రతినిధిగా బి.రమాదేవి, కోశాధికారిగా బసయ్య గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎంపికైన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫారూఖ్ పటేల్, జిల్లా కోశాధికారి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటయ్య మరియు జిల్లా కార్యదర్శి నైమొద్దిన్ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాష ఉపాధ్యాయులు కృష్ణయ్య, జి.మంజుల, పి.బాలమణి, కే.అమృత, జాకీర్ అలీ, ఎం.లక్ష్మణ్, ఆర్.బాలకృష్ణ, కే.జయంతి, ఐ.అమృతమ్మ, ఈ.స్వర్ణ, సి.హేమ, రుక్మిణి, టిఆర్. కవిత, ఎస్.రాములు, జె.హరి చందర్, కే.బుచ్చయ్య, బి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీపీఐ నేత నర్రాగిరి జన్మదిన వేడుకలు





- **కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు**

**రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల సీపీఐ కార్యదర్శి నర్రాగిరి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు గురువారం నాడు నర్రా గిరి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో నిర్వహించిన గిరి జన్మదిన వేడుకల్లో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, శేర్లింగంపల్లి మండల పార్టీ కార్యదర్శి చందు యాదవ్, పార్టీ నేతలు ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్, ఏఐటీయూసీ కార్యదర్శి గిలకరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరేష్ నాయక్, శీను తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు భారీ గజమాలతో నర్రా గిరిని ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్రా గిరి సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శిగా నిరంతరం ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ కార్యదర్శి పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ తదితర నేతలు ఆకాంక్షించారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన పార్టీ నేతలకు కార్యకర్తలకు నర్రాగిరి కృతజ్ఞతలు చెప్పారు.

## ఎల్బీనగర్ లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నిరసన



**ఎల్‌బీనగర్, నవంబర్ 27 (నగర నిజం):** కొమురవెల్లి మల్లన్న దేవస్థానం చైర్మన్ పదవిని రెడ్డి కులస్తులకు ఇవ్వడాన్ని ఖండిస్తూ తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు "కుండే వెంకటేష్ కురుమ" పాల్గొన్నారు. ఎల్‌బీనగర్ శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద జెండాలు, ప్లకార్డులతో కురుమ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్న స్వామి దేవస్థాన చైర్మన్ పదవి తప్పనిసరిగా కురుమ కులానికి చెందిన వారికే ఇవ్వాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గోరిగె నర్సింహా, కుండే వెంకటేష్ కురుమ, కాల్నే మల్లేష్ మాట్లాడుతూ...., కులాభిమానాన్ని దెబ్బతీసే నిర్ణయాలు సమాజం అంగీకరించదని తెలిపారు. కార్యక్రమంలో రావుల ఐలయ్య (కురుమ కోశాధికారి) కోడూరి అశోక్ (కురుమ ప్రచార కార్యదర్శి), జందే బిక్షం (కురుమ రాష్ట్ర కార్యదర్శి), హేమిడి ఉపేందర్ (కురుమ యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రటరీ) బాదం శ్రీనివాస్ కురుమ, పడకంచి పవన్ కురుమ, పడకంచి నరసింహస్వామి కురుమ, కడకంచి మల్లేశం, మంగ వెంకటేశ్ కురుమ, కాల్లె మల్లేష్ కురుమ, దందే నరసింహ కురుమ, మందుల వెంకటేష్ కురుమ, గొరిగే మనోజ్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE